

సునీతారావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకుంటున్న ఖమర్ హమీద

సనత్‌నగర్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా ఖమర్ హమీద

బంజారాహిల్స్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా ఖమర్ హమీద నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావు నియామకపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా హమీద మాట్లాడుతూ నియోజకవర్గంలో మహిళా విభాగాన్ని పటిష్ఠ పరిచేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాను పార్టీ క్రియాశీలక కార్యకర్తగా మొదలై కాంగ్రెస్ బలం పెంచేందుకు అత్యధిక సభ్యత్వాలను పూర్తి చేసినట్టు వెల్లడించారు. నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కోట నీలిమ ఇతర సీనియర్ నాయకులు తన మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానన్నారు.



తెలంగాణ ఫొటోగ్రఫీ సొసైటీ వార్షిక వేడుకల్లో మాట్లాడుతున్న కోట నీలిమ

స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో ఫొటోగ్రఫీ వేడుక

అమీర్‌పేట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ఫొటోగ్రఫీ ద్వారా సంస్కృతి పరిరక్షణ, చరిత్ర, డాక్యుమెంటేషన్, సామాజిక మార్పుకు నాంది పలికే విధంగా ఉంటుందని అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్‌నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కోట నీలిమ అన్నారు. ప్రముఖ రాజకీయవేత్త, రచయిత్రి, కళాకారిణి డాక్టర్ కోట నీలిమ స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో జరిగిన గాలేరియా 2025లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ నెల 7న ప్రారంభమైన ఫొటోగ్రఫీ వార్షిక ప్రదర్శన ఈ నెల 11 వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా నీలిమ మాట్లాడుతూ ఫొటోగ్రఫీ కళను ప్రోత్సహిస్తూ టీపీఎస్ అందిస్తున్న వేదికను ఆమె ప్రశంసించారు. ఒక్కో ఫొటో వెనుక ఒక కథ ఉంటుందన్నారు. ముఖ్యంగా ఈ దృశ్యాలు మనసును కదిలించే విధంగా ఉంటాయని ఇది కేవలం కళ మాత్రమే కాదని అది సమాజాన్ని మార్చే గొప్ప శక్తిగా మారుతుందదన్నారు. ఈ ప్రదర్శనలో భాగస్వామ్యమైన ప్రతి ఫొటోగ్రాఫర్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వీవీఎస్ శర్మ, కార్యదర్శి ప్రశాంత్, సత్యప్రసాద్, హరీష్, కృష్ణన్ తదితరులు పాల్గొని నీలిమకు స్వాగతం పలికారు.

పది ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెరగాలి

పంజాగుట్ట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): పదవ తరగతి ఫలితాలు గతంలో కంటే ఎక్కువ శాతం తీసుక రావాలని అందుకు ఉపాధ్యాయులు బాగా కృషి చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. సోమవారం సచివాలయంలోని తన చాంబర్‌లో బహుజన్ టీచర్స్ ఫెడరేషన్(బీటీఎఫ్) 2025 క్యాలెండరును ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం సలహాదారులు కావలి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం కబ్జాకు స్కెచ్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): పిల్లలు ఆడుకునేందుకు అని ప్రభుత్వానికి చెందిన 200 గజాల స్థలాన్ని చదును చేసి ఆక్రమించేందుకు స్కెచ్ వేసిన ప్రైవేటు పాఠశాల యాజమాన్యం వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఫిలింనగర్ వినాయకనగర్‌లో కొద్ది కాలం క్రితం ప్రైవేటు పాఠశాల ఏర్పాటు అయింది. ఈ పాఠశాలకు బస్తీలో నుంచి దారి ఉంది. కాని యాజమాన్యం కన్ను భవనం పక్కనే ఉన్న ప్రభుత్వానికి చెందిన 200 గజాల మిగుల స్థలంపై పడింది. ఎలాగైన దాన్ని కబ్జా చేస్తే స్కూల్ విస్తరించవచ్చని భావించారు. పథకం ప్రకారం విద్యార్థులకు దగ్గరగా ఉండే దారి కాకుండా ఎగువ ప్రాంతం నుంచి కొత్త నడక, ద్విచక్ర వాహనాల రాకపోకలు సాగించేలా దారి ఏర్పాటు చేసుకున్నారు. ఈ దారిలోనే ఎవరైన పాఠశాల రావాలని హుకూం జారీ చేశారు. దూరమైనప్పటికి విద్యార్థులు తిప్పలు పడుతూ పాఠశాలకు వెళుతున్నారు. ఇటీవలె ఈ బాటకు అనుకొని ఉన్న 200 గజాల స్థలం నుచదును చేయడం మొదలు పెట్టారు. స్థానికులు అభ్యంతరం వ్యక్తంగా చేయగా పిల్లలు ఆడుకునేందుకు క్రీడా స్థలం లేదని జవాబు ఇచ్చారు. కాని దీని వెనుకాల కబ్జా కుట్ర ఉందని స్థానికులు అనుమానిస్తున్నారు. ప్రస్తుత పాఠశాల భవనంలో కూడా కొంత ప్రభుత్వ స్థలం ఉందని ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ అధికారులకు కలిసి ఫిర్యాదు చేసేందుకు సిద్ధం అవుతున్నారు.



వినాయకరావునగర్‌లోని ప్రభుత్వ స్థలం

ఆన్‌లైన్‌లో బెట్టింగ్.. యువకుడి అరెస్టు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ ద్వారా బెట్టింగ్ పెడుతున్న యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. బంజారాహిల్స్ రోడ్డు నంబరు 13లో బెట్టింగ్ జరుగుతుందని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే వారు దాడులు నిర్వహించగా శ్రీరాంనగర్‌కు చెందిన మహ్మద్ సాబేర్ ఆన్‌లైన్‌లో గోల్డ్ 360 ఆప్‌లో బెట్టింగ్ పెడుతున్నట్టు తేలింది. బంజారాహిల్స్ పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని సెల్‌ఫోన్ సీజ్ చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఫుట్‌పాత్ ఎక్కిన కారు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో కారును ఫుట్‌పాత్ ఎక్కించాడో వ్యక్తి. ఈ నెల 9న పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బంజారాహిల్స్ రోడ్డు నంబరు 1 హయత్ ప్లేస్ దారిలో ఫుట్‌పాత్ ఎక్కిన బ్యాలెనో కారు కనిపించింది. వాకబు చేయగా గుర్తు తెలియని వ్యక్తి కారుతో ఫుట్‌పాత్‌ను ఢీకొట్టి ఎక్కించినట్టు తేలింది. డ్రైవర్ సీటులో ఉన్న వ్యక్తి సురక్షితంగా బయటపడి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. కారు నంబర్ ఆధారంగా అది రెడ్‌హిల్స్‌కు చెందిన నిర్మాణ దారుడు ఫాజిల్ అహ్మద్‌కు చెందిందిగా గుర్తించారు. మద్యం మత్తులో ప్రమాదం చేసి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఏటీఎంలో చోరీకి విఫలయత్నం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ఏటీఎం సెంటర్‌లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి విఫలయత్నం చేశారు. కెనరా బ్యాంకుకు చెందిన ఏటీఎం సెంటర్ శ్రీకృష్ణానగర్‌లో ఉంది. ఈ నెల 9న గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసేందుకు విఫలయత్నం చేశారు. డ్యాష్ బోర్డు, యంత్రాన్ని ధ్వంసం చేశారు. కాని డబ్బు రాకపోవడంతో వెళ్లిపోయారు. బ్యాంకు మేనేజర్ దరావత్ కృష్ణ ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చోరీ కేసులో పాత నేరస్థుడి అరెస్టు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): చోరీ కేసులో తప్పించుకొని తిరుగుతున్న పాత నేరస్థుడిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. 2019లో జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 18లో బంగారంతో పాటు 50 వేల నగదు దారి దోపిడీ జరిగింది. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడి కోసం అనేక చోట్ల గాలించారు. కాని దొరకలేదు. ఇటీవలె సెల్‌ఫోన్ చోరీ కేసులో సంజీవరెడ్డినగర్ పోలీసులు గోవింద్ బండారి అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ చేశారు. బండారి వేలిముద్రలు 2019 ఘటనకు సరిపోలి ఉండటంతో పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకోని విచారణ చేయగా నేరం అంగీకరించారు. దోపిడీ అనంతరం బండారి నేపాల్‌కు వెళ్లినట్టు విచారణలో తేలింది. 2020 ఆర్‌సీ పురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ చోరీ కేసులో నిందితుడని తేలింది. నిందితుడిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో మరో నిందితుడు రాజేష్ చత్రి పరారీలో ఉన్నాడు.

యువత జోష్... మాబ్ డ్యాన్స్

సామాజిక అంశాలపై చైతన్యం కలిగిస్తూ కార్యక్రమాలు



మాబ్ డ్యాన్స్‌లో యువత ఉత్సాహం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): హైటెక్ సిటీ రోడ్డులో అంతా ప్రశాంతంగా ఉంది. ఉన్నట్టుండి పీపుల్స్ ప్లాజా సమీపంలో మెరుపులా ఒక యువతి డ్యాన్స్ చేయడం మొదలు పెట్టింది. మరి కొందరు యువకులు ఆమెకు జత కలిశారు. అంతే డ్యాన్స్ షురూ అయింది. హుషారెత్తించే గీతానికి అదే స్థాయిలో, వేగంగా పదం కలుపుతూ ఊగిపోతున్నారు. వీరిని గమనించిన సామాన్య జనం చుట్టు చేరారు. వారిలో ఉత్సాహవంతులు కొందరు డ్యాన్స్ చేస్తున్న బృందంలో చేరి తామూ కొన్ని స్టెప్పులు వేశారు. కొంత సేపటికి సందడి ముగిసింది. గో గ్రీన్.. సేవ్ ప్లానెట్ ప్రచారంలో భాగంగా ఆ యువత నృత్యం చేశారు. నగరంలో జరుగుతున్న ఈ సందడి పేరు మాబ్ డ్యాన్స్. ప్రస్తుతం యువత దీనిపై మోజు పెంచుకుంటోంది.

పాశ్చాత్యం నుంచి...

అమెరికాలోని మన్‌హట్టన్‌లో బిల్ వాసిల్ అనే వ్యక్తి మాబ్ డ్యాన్స్ సృష్టికర్త. నృత్యం, వినోదం మిళితంగా.. బృందంగా ఏర్పడిన యువత సాగించే ఈ నృత్యం అత్యంత వేగంగా అన్ని ప్రాంతాలకూ విస్తరించింది. న్యూయార్క్‌లోని ది వాల్ స్ట్రీట్. జనరల్‌లో దాదాపు ఐదు వేల మంది మాబ్ డ్యాన్స్‌లో పాల్గొని రికార్డు సృష్టించారు. ప్రపంచంలోని ప్రముఖ నగరాలన్నింటిలోను ఈ డ్యాన్స్ పాగా వేసింది. క్రమంగా మన దేశానికి వ్యాపించింది. ముంబాయిలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని దాదాపు వేయి మంది ఈ మాబ్ డ్యాన్స్‌లో పాల్గొన్నారు. మాబ్‌డ్యాన్స్ చేయాలనుకునేవారంతా సోషల్ నెట్‌వర్క్‌తోపాటు మొబైల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం బంజారాహిల్స్ జీవీకే వన్‌లో ఇలాంటి కార్యక్రమాన్ని తొలిసారిగా నిర్వహించారు. నో డ్రింకింగ్. నో డ్రైవింగ్ పేరుతో ఈ డ్యాన్స్‌ను చేశారు. షాపింగ్ కోసం వచ్చిన వారంతా వారితో జతకలిసారు. పీపుల్స్‌ప్లాజాలోనూ గో గ్రీన్ పేరుతో మాబ్ డ్యాన్స్ చేశారు. ఈ రెండు వేదికలపై మంచి స్పందన రావడంతో యువకులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు సామాజిక అంశాలను ఎంచుకొని వాటిపై మాబ్ నృత్యాలు చేయ డం మొదలు పెట్టారు. మాదాపూర్, హైటెక్‌సిటీలో ప్రతి వారాంతం మాబ్ డ్యాన్స్‌లు జోరందుకుంటున్నాయి. షాపింగ్ మాల్స్‌లలో కూడా ప్రత్యేక మైన రోజుల్లో మాబ్ డ్యాన్స్ చేస్తున్నారు.



తేలికగా... వడివడిగా

మాబ్ డ్యాన్స్ కోసం యువకులంతా ముందుగానే స్టెప్పులు నేర్చుకుంటారు. అవి సులువుగా ఉంటాయి. ఈ ప్రక్రియ కొంత వేగంగా, మెరుపులా చేయాల్సినది అని చెబుతున్నారు. ఫిట్‌నెస్ ట్రైనర్లు, సులువైన డ్యాన్స్ నేర్పడంతో జనం మధ్యలో చేసే సమయంలో స్థానికులు జత కలిసేందుకు అవకాశం ఉంటుందంటున్నారు. నగరంలోని స్కూళ్లు, కళాశాలలు, ఎంఎన్‌సీ సంస్థలు ఇలాంటి నృత్యాలపై ఎక్కువగా దృష్టి పెడుతున్నారు. మాబ్ డ్యాన్స్ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ఎంతో దోహదం చేస్తుందని ఫిట్‌నెస్ ట్రైనర్లు అంటున్నారు.

ఆరోగ్యానికి మంచిదే..

మాబ్ డ్యాన్స్ చేయడం వల్ల ఆరోగ్యానికి కూడా చాలా మంచదని వైద్య నిపుణులు అంటున్నారు. ఈ నృత్యాం దాదాపు పది నిమిషాల పాటు ఉంటుంది. ఇలా కనీసం ఐదు పాటలు అంటే సుమారు గంట పాటు ఏదో రకంగా శరీర అవయవాలను కదిలిస్తుంటారు. ఇలా చేయడం కూడా ఓ వ్యాయమమే అంటున్నారు జిమ్ ట్రైన ర్లు. ఎయిరోబిక్స్ మాదిరిగా మాబ్ డ్యాన్స్‌ను కూడా ఎక్సర్‌సైజ్ కింద భావించవచ్చన్నారు. మరెందుకు ఆలస్యం ప్రజలను చైతన్య పరిచేందుకు మీరు కూడా మాబ్ డ్యాన్సులో పాలుపంచుకోండిక.



అభివాదం చేస్తున్న జాతీయ ఓబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఓరుగంటి వెంకటేశం గౌడ్, తదితరులు

కులగణనపై రీ సర్వే చేయాలి

● జాతీయ ఓబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేశం గౌడ్

పంజాగుట్ట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కుల సర్వే నివేదిక తప్పులతడకలా ఉందని, వెంటనే రీ సర్వే చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని జాతీయ ఓబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఓరుగంటి వెంకటేశం గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు కావాలని అడిగితే సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పరంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడం సమంజసం కాదని అన్నారు. కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం ఉంటే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల సర్వేలో ఎందుకు తగ్గుతుందని ప్రశ్నించారు. సమావేశంలో తెలంగాణ బీసీ కులాల సమన్వయ వేదిక ప్రతినిధి రఘురాం నేత, పద్మశాలి సంఘం కార్యదర్శి జెల్లా నరేందర్, తెలంగాణ జేఏసీ ఛైర్మన్ కోలా జనార్దన్, వివిధ సంఘాల నాయకులు డి.యాదగిరి, ఎర్రోజు భిక్షపతి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

రెండేళ్ల వరకు ఇవే నీళ్లు..

(5వ పేజీ తరువాయి)

అందిస్తున్నారు. ఆయా ప్రాంతాలకు ప్రస్తుతం సరఫరా చేసే నీరు ఏమాత్రం సరిపోవడం లేదు.

అదనపు జలాలు తీసుకురాకపోవడం వల్లే..

ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన కృష్ణా ఫేజ్-3, గోదావరి ఫేజ్-1 ప్రాజెక్టులతో నగరానికి నీళ్లు అందుతున్నాయి. ఆ సమయంలో 1200మిలియన్ లీటర్ల నీళ్లు నగరానికి చేరడంతో అప్పట్లో నీటి ఇబ్బందులు తలెత్తలేదు. హైదరాబాద్ మహానగరం ఈ పదేళ్లలో ఔటర్ రింగ్‌రోడ్డును హద్దుగా చేసుకొని శరవేగంగా విస్తరిస్తోంది. గేటెడ్ కమ్యూనిటీ కాలనీలు, బహుళ అంతస్తుల భవనాలు పెద్దఎత్తున వస్తున్నాయి. పదేళ్ల క్రితం వరకు నగరంలో ఏ స్థాయిలో (2600మిలియన్ లీటర్లు) నీళ్లు వచ్చాయో.. ప్రస్తుతం అంతే వస్తున్నాయి. ఈ పదేళ్లలో అదనంగా జలాలు తీసుకొచ్చేందుకు ఒక్క ప్రాజెక్టు చేపట్టలేదు. ప్రస్తుతం నగరంలో సరఫరా అవుతున్న జలాలనే మరో రెండేళ్ల వరకు సరిపుచ్చుకోవాల్సిన అవసరముందని, గోదావరి రెండో ఫేజ్ జలాలు అందితేనే పూర్తిస్థాయిలో నీళ్లు ఇవ్వగలమని అధికారులు అంటున్నారు.

సొంత కార్లు.. అద్దె వాహనాలుగా..

(5వ పేజీ తరువాయి)

యువతకు అందించింది. కొందరు అధికారులు డీఓసీ డ్రైవర్లను వేధించి.. తమ వద్ద పని చేయకుండా చేశారు. అనంతరం సొంత కార్లను అద్దె వాహనాలుగా వినియోగిస్తూ వచ్చారు. జీహెచ్‌ఎంసీలో దాదాపు 800 మంది అధికారులకు వాహన సదుపాయం ఉంది. ఇందులో సంస్థ సొంత, అద్దె వాహనాలున్నాయి. ప్రాథమిక పరిశీలనలో గుర్తించిన 26 మందికి నోటీసులు ఇవ్వగా.. కేంద్ర, జోనల్, సర్కిల్ కార్యాలయాల పరిధిలో సొంత కార్లను అద్దె వాహనాలుగా ఎంత మంది వినియోగిస్తున్నారన్న వివరాలపై ఆరా తీస్తున్నారు. సొంత నంబర్ ప్లేట్ వాహనాలు ఎంత మంది వాడుతున్నారు..? వాటిలో అద్దె ఎన్ని వాహనాలకు చెల్లిస్తున్నారన్నది గుర్తిస్తే అక్రమాలు బయటపడుతాయని ఓ అధికారి తెలిపారు. సొంత కార్లను అద్దె వాహనాలుగా చూపుతోన్న అధికారులు 80 మందికిపైగా ఉంటారని రవాణా విభాగం వర్గాలు చెబుతున్నాయి. వీరికి నెలకు రూ.27.20 లక్షల చొప్పున యేటా రూ.3.26 కోట్లు చెల్లిస్తున్నారు.

మహిళలు ధైర్యంగా ఉండాలి

● కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి

రాంనగర్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): మహిళలు ధైర్యంగా ఉండాలని కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి అన్నారు. కళాప్రదర్శనలు పిల్లల్లో సంస్కారం, ఏకాగ్రత, విజ్ఞానాన్ని పెంపొందిస్తాయన్నారు. సోమవారం శ్రీశృంగేరీ శంకరమఠం సౌజన్యంతో శ్రీఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్, శ్రీలాస్య నృత్యాలయ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శంకరమఠంలో భరతనాట్య నృత్యప్రదర్శన జరిగింది. యువకళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ నాట్యగురువు విశాఖ ప్రకాష్ శిష్యురాళ్లు భరతనాట్య ప్రదర్శన ఇచ్చారు. నృత్య కళలను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతీ ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కళాకారులకు సర్టిఫికెట్‌లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది పార్వతి, బుర్ర మోహన్‌కృష్ణ, ట్రస్ట్ వ్యవస్థాపకురాలు పాలపర్తి సంధ్యారాణి, కన్వీనర్ రఘుశ్రీ పాల్గొన్నారు.



సెల్ఫ్ డిఫెన్స్ వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న ఆస్పత్రి ఎండీ డాక్టర్ ఏవీ గురవారెడ్డి

మహిళలకు సెల్ఫ్ డిఫెన్స్ అవసరం

● డాక్టర్ ఏవీ గురవారెడ్డి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): మహిళలపై ఎవరు అసభ్యంగా ప్రవర్తించినా వారే స్వయంగా ఎదుర్కొనే విధంగా సెల్ఫ్ డిఫెన్స్ వర్క్‌షాప్‌లో శిక్షణ ఇస్తున్నామని కిమ్స్ సన్ షైన్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఏవీ గురవారెడ్డి తెలిపారు. బేగంపేటలోని కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రిలో ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళకు మానసిక స్థైర్యంతోపాటు శారీరక దృఢత్వం చాలా ముఖ్యమన్నారు. యోధ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మార్షల్ ఆర్ట్స్‌లో ప్రావీణ్యం పొందిన మాస్టర్ అజయ్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెల్ఫ్ డిఫెన్స్ వర్క్‌షాప్‌లో తమపై దాడి చేసినప్పుడు ఎలా తప్పించుకోవాలి, ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై వారం రోజుల పాటు బ్యాచ్‌ల వారిగా శిక్షణ తరగతులు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు చెప్పారు. ఈ వర్క్‌షాప్‌లో కార్డియాలజిస్ట్ డాక్టర్ కావ్య, న్యూరాలజిస్టు డాక్టర్ నివేదితతో నర్సింగ్ స్టాఫ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

'లంబాడీ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలి'

పంజాగుట్ట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): లంబాడీ సామాజిక వర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలని, ఏజెన్సీ ప్రాంతంలో వంద శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు, ఎస్టీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర సమన్వయకర్త రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం సోమాజిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న సచివాలయంలో గిరిజన సలహా మండలి సమావేశం జరుగనున్న నేపథ్యంలో తమ డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. ఈ నెల 15న లంబాడీల ఆరాధ్య దైవం సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడానికి అదనంగా పది కోట్ల రూపాయలు మంజూరు చేయాలని, ఆ రోజును సెలవు దినంగా ప్రకటించాలని అన్నారు. గ్రామపంచాయితీల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, ఎస్టీల కోసం ఏర్పాటు చేసిన సబ్ ప్లాన్ నిధులను గిరిజనుల అభివృద్ధి కోసమే ఖర్చు చేయాలని అన్నారు. ఆయా అంశాలపై గిరిజన సలహా మండలి సమావేశంలో తీర్మానం చేసి వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



పలు విభాగాలలో విజేతలుగా నిలిచిన 11 మంది మహిళలు

మిసెస్ ఇండియా-2025 పోటీలు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు ప్రాతినిధ్యం వహించనున్న 11 మంది విజేతలు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ఇటీవల మిసెస్ ఇండియా తెలంగాణ 2025 గ్రాండ్ ఫినాలేలో పలు విభాగాలలో విజేతలుగా నిలిచిన 11 మంది మిసెస్ ఇండియా 2025 పోటీలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తారని రాష్ట్ర స్థాయి ప్రాంతీయ డైరెక్టర్ మమతా త్రివేది వెల్లడించారు. సోమవారం జూబ్లీహిల్స్ లోని సంస్థ కార్యక్రమంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె ఈ వివరాలను తెలుపుతూ ఈ సంవత్సరం చివర్లో జాతీయ స్థాయి ఫైనల్స్ జరుగనున్నాయన్నారు. డాక్టర్ రష్మి కాండ్లికర్, డాక్టర్ పి. సీత సూపర్ క్లాసిక్ విభాగంలో (60 ఏళ్ల పైబడిన వారు) తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తుండగా, మైత్రేయా అమృత, అర్చన కొనకంచి, జె. శ్రుతి క్లాసిక్ విభాగంలో పాల్గొంటారు. శ్రీమతి కేటగిరీలో సుదీప్తా దాష్, మితాలీ అగర్వాల్ పాల్గొంటారని ఆమె తెలిపారు. జాతీయ స్థాయిలో రాష్ట్రం గర్వపడేలా వీరు చేస్తారని నమ్మకంగా ఉన్నామన్నారు. వీరంతా వివిధ రంగాలలో తమ ప్రతిభను చాటిన వారేనని, అందం మాత్రమే కాదు మహిళకు ఆత్మవిశ్వాసం కూడా ముఖ్యమేనని ఈ పోటీలు ద్వారా తెలుపుతున్నామన్నారు.



క్రికెట్ పోటీల్లో విజేతలైన టీం కెప్టెన్లకు ట్రోఫీలు అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని

క్రీడలతో మానసిక ఉల్లాసం: ఎమ్మెల్యే తలసాని

అమీర్‌పేట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెంపొందుతుందని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అమీర్‌పేటలోని మున్సిపల్ గ్రౌండ్‌లో ఈ నెల 6 నుంచి నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తలసాని విజేతలకు ట్రోఫిలను అందజేశారు. ఏప్రిల్ 14వ తేదిన బైసాకి (సిక్కు మతాన్ని స్థాపించిన రోజు) సందర్భంగా ప్రతి సంవత్సరం ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడా పోటీల సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న సిక్కులు హాజరయ్యారు. క్రికెట్ పురుషుల విభాగంలో అమీర్‌పేటకు చెందిన రాయల్ చాలెంజర్స్ టీం కు మొదటి బహుమతి, కిషన్ బాఘ్ కు ద్వితీయ బహుమతి లభించగా, మహిళల విభాగంలో అమీర్‌పేటకు చెందిన ఫ్రిన్స్ 1, ఫిన్స్ 2 కి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అమీర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి నామన సంతోష్ మణి కుమార్, నాయకులు ప్రవీణ్ రెడ్డి, గురుద్వారా అధ్యక్షుడు దర్శన్ సింగ్, సుమిత్ సింగ్, మాంటి, మోను పప్పు, సోను, కక్కు పాల్గొన్నారు.

70 ప్రైవేట్ బస్సులకు చలానా విధింపు

అమీర్‌పేట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా అక్రమంగా సైరన్స్ కలిగి ఉండి వాహనదారులకు, పాదచారులకు, ప్రయాణికులకు ఇబ్బంది కలిగే విధంగా రకరకాల శబ్దం తిరిగే వాహనాల (ప్రైవేటు బస్సులు, రవాణా వాహనాలు, లారీల)ను ప్రత్యేక తనిఖీల గుర్తించి ఒక్క రాత్రిలో 70 ప్రైవేటు బస్సులను జప్తుచేసి చలానా విధించడం జరిగిందని ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సైదులు వెల్లడించారు. తనిఖీల్లో భాగంగా బ్లాక్ ఫిల్మ్‌లు కూడా తొలగించడం జరిగిందన్నారు. ఈ తనిఖీలు ఈ నెల రోజులు మొత్తంగా ఉంటాయన్నారు. సైరన్, బ్లాక్ ఫిల్మ్ ఉన్న వాహనదారులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని ఆదేశించారు. రకరకాల శబ్దములు చేస్తూ వాహనాలు నడుపడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఈ సందర్భంగా సైదులు సహకరించండి, సహాయం పొందండి, కాలుష్యాన్ని నివారించాలని కోరారు.



చలానా విధిస్తున్న ట్రాఫిక్ సీఐ సైదులు

కరాటేపై ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపాలి

అమీర్‌పేట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ఆత్మ రక్షణ విద్య కరాటేపై ప్రతి ఒక్కరు ఆసక్తిని కనబరచాలని కరాటే మాస్టర్ మురళీధర్ అన్నారు. అమీర్‌పేట గురుగోబింద్ సింగ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ స్టేడియంలో జరిగిన పోటీల్లో శంకర్ పర్పుల్ బెల్ట్ సాధించారు. ఈ సందర్భంగా కోచ్ మురళీధర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఏడో తరగతి చదువుతున్న శంకర్ చిన్ననాటి నుంచి కరాటేపై ఎంతో ఆసక్తితో ఉన్నాడని తెలిపారు. ప్రతి ఒక్కరు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా తమను తాము రక్షించుకోవడంలో పాటు ఇతరులకు రక్షించాలని అన్నారు. కార్యక్రమంలో బాబు రాజ్ మోహన్, స్నేహ, అర్జున్, శశాంక్, కరిష్మాలు బ్రౌన్ బెల్టులు అందుకున్నారు.



శంకర్‌కు సర్టిఫికెట్ ప్రదానం చేస్తున్న కోచ్ మురళీధర్



దేవతా విగ్రహాలకు అభిషేకం చేస్తున్న హరే కృష్ణమూవ్‌మెంట్ నిర్వాహకులు

ఘనంగా నిత్యానంద త్రయోదశి వేడుకలు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12 స్వయంభు లక్ష్మీనర్సింహస్వామి(స్వర్ణ) దేవాలయంలో హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో సోమవారం నిత్యానంద త్రయోదశి వేడుకలు ఘనంగా జరిగాయి. రాధా, శ్రీకృష్ణుడి విగ్రహాలకు నితాయ్ గౌరాంగ అష్టోత్తర శత కలశ మహాభిషేకం నిర్వహించారు. అనంతరం గీతా జయంతి సందర్భంగా భగవద్గీత మారథాన్ నిర్వహించారు. కార్యక్రమంలో మూవ్‌మెంట్ అధ్యక్షుడు సత్య గౌర చంద్రదాస తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే శ్రీ గణేష్‌తో హోమ్ బాలికలు, నిర్వాహకులు

ప్రతి పేదవారికీ మేలు కలిగేలా పనిచేస్తా

రెజిమెంటల్‌బజార్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): అనాథ పిల్లలను చేర దీసి ఆశ్రయం కల్పిస్తు విద్యాబుద్ధులు నేర్పిస్తు ప్రయోజకులుగా తీర్చిదిద్దుతున్న ఆశ్రయ్ హోమ్ నిర్వాహకులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అభినందించారు. సోమవారం హోమ్ నిర్వాహకుల ఆహ్వానం మేరకు రెజిమెంటల్‌బజార్ హిల్‌స్ట్రీట్ ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న ఆశ్రయ్ హోమ్ ఫర్ గర్ల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా హోమ్ నిర్వాహకులు గ్రేస్ హోమ్‌కు సోలార్ సిస్టమ్, సీసీ కెమెరాలు, కరెంట్ వైరింగ్, అదనపు గదులు ఏర్పాటుకు సహకారం అందించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. వెంటనే ఎమ్మెల్యే హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడి సోలార్ సిస్టమ్ ఏర్పాటుకు ఒప్పించారు. కరెంట్ వైరింగ్ పనులను కాంగ్రెస్ నాయకులు సంతోష్ యాదవ్‌ను చేయించాలని చెప్పడంతో ఆయన సమ్మతి తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని గోపాలపురం ఇన్‌స్పెక్టర్‌ను కోరారు. అదే విధంగా కంటోన్మెంట్ నియోజక వర్గంలో ఏవరు లేకుండా నిస్సాహాయ స్థితిలో ఉన్న వృద్ధులను చేరదీసి భోజన వసతితో పాటు వైద్య సహాయం అందించడానికి ఓల్డ్‌ఏజ్ హోమ్ ఏర్పాటు చేయాలని దానికి తన జీతం నుంచి కొంత అందిస్తానని ఆశ్రయ్ హోమ్ నిర్వాహకురాలు గ్రేసీకి సూచించారు. కార్యక్రమంలో గోపాలపురం ఇన్‌స్పెక్టర్ నరేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, కాంగ్రెస్ నాయకులు సంతోష్ యాదవ్, బాబురావు,కేకే శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

'బస్తీ సమస్యల పరిష్కారం, అభివృద్ధే ధ్యేయం'

తిరుమలగిరి ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గం అభివృద్ధి ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. సోమవారం నియోజకవర్గ బస్తీ పర్యటనలో భాగంగా వార్డ్-7 లోని తిరుమలగిరి విలేజ్, వనిత సొసైటీ, సెయింట్ ఆంథోని చాపెల్, వీరభద్ర స్వామి దేవాలయం, నగయ్ మాత చర్చి ఏరియాల్లో బస్తీ పర్యటన చేపట్టారు. స్థానికులు పలు సమస్యలను ఏకరువు పెట్టారు. ముఖ్యంగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం, బోర్ వాటర్, తాగునీరు అస్తవ్యస్తంగా సరఫరా, అంతర్గత రహదారుల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వివరించారు. సమస్యలకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. కంటోన్మెంట్ బోర్డు అధికారుల దృష్టికి తీసుకొనివెళ్లి అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేయిస్తానని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోడ్పాటుతో నిధులను తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. బస్తీ పర్యటనలో ఎమ్మెల్యే వెంట వార్డ్ నాయకులు రేమండ్ హార్‌ఉడ్, నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవానీ సుందర్ రాజన్, మురళి ముదిరాజ్, నాగసేని సరిత, కాంగ్రెస్ నాయకులు, స్థానిక బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో బెట్టింగ్.. యువకుడి అరెస్టు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ ద్వారా బెట్టింగ్ పెడుతున్న యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. బంజారాహిల్స్ రోడ్డు నంబరు 13లో బెట్టింగ్ జరుగుతుందని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే వారు దాడులు నిర్వహించగా శ్రీరాంనగర్‌కు చెందిన మహ్మద్ సాబేర్ ఆన్‌లైన్‌లో గోల్డ్ 360 ఆప్‌లో బెట్టింగ్ పెడుతున్నట్టు తేలింది. బంజారాహిల్స్ పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని సెల్‌ఫోన్ సీజ్ చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఫుట్‌పాత్ ఎక్కిన కారు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో కారును ఫుట్‌పాత్ ఎక్కించాడో వ్యక్తి. ఈ నెల 9న పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బంజారాహిల్స్ రోడ్డు నంబరు 1 హయత్ ప్లేస్ దారిలో ఫుట్‌పాత్ ఎక్కిన బ్యాలెనో కారు కనిపించింది. వాకబు చేయగా గుర్తు తెలియని వ్యక్తి కారుతో ఫుట్‌పాత్‌ను ఢీకొట్టి ఎక్కించినట్టు తేలింది. డ్రైవర్ సీటులో ఉన్న వ్యక్తి సురక్షితంగా బయటపడి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. కారు నంబర్ ఆధారంగా అది రెడ్‌హిల్స్‌కు చెందిన నిర్మాణ దారుడు ఫాజిల్ అహ్మద్‌కు చెందిందిగా గుర్తించారు. మద్యం మత్తులో ప్రమాదం చేసి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఏటీఎంలో చోరీకి విఫలయత్నం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ఏటీఎం సెంటర్‌లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి విఫలయత్నం చేశారు. కెనరా బ్యాంకుకు చెందిన ఏటీఎం సెంటర్ శ్రీకృష్ణానగర్‌లో ఉంది. ఈ నెల 9న గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసేందుకు విఫలయత్నం చేశారు. డ్యాష్ బోర్డు, యంత్రాన్ని ధ్వంసం చేశారు. కాని డబ్బు రాకపోవడంతో వెళ్లిపోయారు. బ్యాంకు మేనేజర్ దరావత్ కృష్ణ ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

70 ప్రైవేట్ బస్సులకు చలానా విధింపు

అమీర్‌పేట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా అక్రమంగా సైరన్స్ కలిగి ఉండి వాహనదారులకు, పాదచారులకు, ప్రయాణికులకు ఇబ్బంది కలిగే విధంగా రకరకాల శబ్ధం తిరిగే వాహనాల (ప్రైవేటు బస్సులు, రవాణా వాహనాలు, లారీల)ను ప్రత్యేక తనిఖీల గుర్తించి ఒక్క రాత్రిలో 70 ప్రైవేటు బస్సులను జప్తుచేసి చలానా విధించడం జరిగిందని ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సైదులు వెల్లడించారు. తనిఖీల్లో భాగంగా బ్లాక్ ఫిల్మ్‌లు కూడా తొలగించడం జరిగిందన్నారు. ఈ తనిఖీలు ఈ నెల రోజులు మొత్తంగా ఉంటాయన్నారు. సైరన్, బ్లాక్ ఫిల్మ్ ఉన్న వాహనదారులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని ఆదేశించారు. రకరకాల శబ్ధములు చేస్తూ వాహనాలు నడుపడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఈ సందర్భంగా సైదులు సహకరించండి, సహాయం పొందండి, కాలుష్యాన్ని నివారించాలని కోరారు.



చలానా విధిస్తున్న ట్రాఫిక్ సీఐ సైదులు

140 రైళ్లు.. 1.30 లక్షల మంది ప్రయాణికులు

- కుంభమేళాకు దక్షిణమధ్యరైల్వే 140 ప్రత్యేకరైళ్లు
- సోషల్‌మీడియాలో ప్రచారం వాస్తవం కాదు : సీపీఆర్ఓ శ్రీధర్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): కుంభమేళా జరిగే ప్రదేశాలకు దక్షిణమధ్యరైల్వే పరిధిలో 140 ప్రత్యేకరైళ్లు నడిపామని అధికారులు ప్రకటించారు. వివిధ ప్రాంతాల నుంచి ఆయా రైళ్లలో సుమారు 1.30లక్షల మంది రిజర్వేషన్ చేసుకున్న గయా, దానాపూర్, పాట్నా, ఆజంఘడ్, ప్రయాగరాజ్, రక్సాల్, బనారస్, గోమతినగర్(లక్నో) ప్రాంతాలకు ప్రయాణికులు వెళ్లివచ్చారని తెలిపారు. ఇవి కాకుండా ఇతర జోన్ల నుంచి మరో 39ప్రత్యేకరైళ్లు దక్షిణ మధ్యరైల్వే జోన్ మీదుగా వెళ్లాయని పేర్కొన్నారు. కుంభమేళాకు ఏర్పాటుచేసిన ప్రత్యేకరైళ్లన్నీ 149శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయని వెల్లడించారు. ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవకుండా లక్నో, ప్రయాగరాజ్, న్యూఢిల్లీ డివిజన్ కార్యాలయాల నుంచి సీనియర్ రైల్వే ఉన్నతాధికారులు యాత్రికుల రద్దీని పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. కాగా, ఆయా ప్రాంతాల్లో గంటల కొద్దీ ట్రాఫిక్‌జామ్ అవుతోందని, రైళ్లు ఎక్కడివక్కడ ఆగిపోయాయని సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారం సరికాదని సీపీఆర్ఓ శ్రీధర్ తెలిపారు. కుంభమేళాకు ప్రయాణికులు సజావుగా వెళ్లి వస్తున్నారని పేర్కొన్నారు.

ఘనంగా నిత్యానంద త్రయోదశి వేడుకలు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12 స్వయంభు లక్ష్మీనర్సింహస్వామి(స్వర్ణ) దేవాలయంలో హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో సోమవారం నిత్యానంద త్రయోదశి వేడుకలు ఘనంగా జరిగాయి. రాధా, శ్రీకృష్ణుడి విగ్రహాలకు నితాయ్ గౌరాంగ అష్టోత్తర శత కలశ మహాభిషేకం నిర్వహించారు. అనంతరం గీతా జయంతి సందర్భంగా భగవద్గీత మారథాన్ నిర్వహించారు. కార్యక్రమంలో మూవ్‌మెంట్ అధ్యక్షుడు సత్య గౌర చంద్రదాస తదితరులు పాల్గొన్నారు.

యువత జోష్... మాబ్ డ్యాన్స్

సామాజిక అంశాలపై చైతన్యం కలిగిస్తూ కార్యక్రమాలు



మాబ్ డ్యాన్స్‌లో యువత ఉత్సాహం



బంజారాహిల్స్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): హైటెక్ సిటీ రోడ్డులో అంతా ప్రశాంతంగా ఉంది. ఉన్నట్టుండి పీపుల్స్ ప్లాజా సమీపంలో మెరుపులా ఒక యువతి డ్యాన్స్ చేయడం మొదలు పెట్టింది. మరి కొందరు యువకులు ఆమెకు జత కలిశారు. అంతే డ్యాన్స్ షురూ అయింది. హుషారెత్తించే గీతానికి అదే స్థాయిలో, వేగంగా పదం కలుపుతూ ఊగిపోతున్నారు. వీరిని గమనించిన సామాన్య జనం చుట్టు చేరారు. వారిలో ఉత్సాహవంతులు కొందరు డ్యాన్స్ చేస్తున్న బృందంలో చేరి తాము కొన్ని స్టెప్పులు వేశారు. కొంత సేపటికి సందడి ముగిసింది. గో గ్రీన్.. సేవ్ ప్లానెట్ ప్రచారంలో భాగంగా ఆ యువత నృత్యం చేశారు. నగరంలో జరుగుతున్న ఈ సందడి పేరు మాబ్ డ్యాన్స్ ప్రస్తుతం యువత దీనిపై మోజు పెంచుకుంటోంది.

పాశ్చాత్యం నుంచి...

అమెరికాలోని మన్‌హట్టన్‌లో బిల్ వాసిల్ అనే వ్యక్తి మాబ్ డ్యాన్స్ సృష్టికర్త. నృత్యం, వినోదం మిళితంగా.. బృందంగా ఏర్పడిన యువత సాగించే ఈ నృత్యం అత్యంత వేగంగా అన్ని ప్రాంతాలకూ విస్తరించింది. న్యూయార్క్‌లోని ది వాల్ స్ట్రీట్. జనరల్‌లో దాదాపు ఐదు వేల మంది మాబ్ డ్యాన్స్‌లో పాల్గొని రికార్డు సృష్టించారు. ప్రపంచంలోని ప్రముఖ నగరాలన్నింటిలోను ఈ డ్యాన్స్ పాగా వేసింది. క్రమంగా మన దేశానికి వ్యాపించింది. ముంబాయిలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని దాదాపు వేయి మంది ఈ మాబ్ డ్యాన్స్‌లో పాల్గొన్నారు. మాబ్‌డ్యాన్స్ చేయాలనుకునేవారంతా సోషల్ నెట్‌వర్క్‌తోపాటు మొబైల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం బంజారాహిల్స్ జీవీకే వన్‌లో ఇలాంటి కార్యక్రమాన్ని తొలిసారిగా నిర్వహించారు. నో డ్రింకింగ్.. నో డ్రైవింగ్ పేరుతో ఈ డ్యాన్స్‌ను చేశారు. షాపింగ్ కోసం వచ్చిన వారంతా వారితో జతకలిసారు. పీపుల్స్‌ప్లాజాలోనూ గో గ్రీన్ పేరుతో మాబ్ డ్యాన్స్ చేశారు. ఈ రెండు వేదికలపై మంచి స్పందన రావడంతో యువకులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు సామాజిక అంశాలను ఎంచుకొని వాటిపై మాబ్ నృత్యాలు చేయ డం మొదలు పెట్టారు. మాదాపూర్, హైటెక్‌సిటీలో ప్రతి వారాంతం మాబ్ డ్యాన్స్‌లు జోరందుకుంటున్నాయి. షాపింగ్ మాల్స్‌లలో కూడా ప్రత్యేక మైన రోజుల్లో మాబ్ డ్యాన్స్ చేస్తున్నారు.

తేలికగా... వడివడిగా

మాబ్ డ్యాన్స్ కోసం యువకులంతా ముందుగానే స్టెప్పులు నేర్చుకుంటారు. అవి సులువుగా ఉంటాయి. ఈ ప్రక్రియ కొంత వేగంగా, మెరుపులా చేయాల్సినది అని చెబుతున్నారు. ఫిట్‌నెస్ ట్రైనర్లు, సులువైన డ్యాన్స్ నేర్పడంతో జనం మధ్యలో చేసే సమయంలో స్థానికులు జత కలిసేందుకు అవకాశం ఉంటుందంటున్నారు. నగరంలోని స్కూళ్లు, కళాశాలలు, ఎంఎన్‌సీ సంస్థలు ఇలాంటి నృత్యాలపై ఎక్కువగా దృష్టి పెడుతున్నారు. మాబ్ డ్యాన్స్ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ఎంతో దోహదం చేస్తుందని ఫిట్‌నెస్ ట్రైనర్లు అంటున్నారు.

ఆరోగ్యానికి మంచిదే..

మాబ్ డ్యాన్స్ చేయడం వల్ల ఆరోగ్యానికి కూడా చాలా మంచదని వైద్య నిపుణులు అంటున్నారు. ఈ నృత్యాం దాదాపు పది నిమిషాల పాటు ఉంటుంది. ఇలా కనీసం ఐదు పాటలు అంటే సుమారు గంట పాటు ఏదో రకంగా శరీర అవయవాలను కదిలిస్తుంటారు. ఇలా చేయడం కూడా ఓ వ్యాయమమే అంటున్నారు జిమ్ ట్రైన ర్లు. ఎయిరోబిక్స్ మాదిరిగా మాబ్ డ్యాన్స్‌ను కూడా ఎక్సర్‌సైజ్ కింద భావించవచ్చన్నారు. మరెందుకు ఆలస్యం ప్రజలను చైతన్య పరిచేందుకు మీరు కూడా మాబ్ డ్యాన్సులో పాలుపంచుకోండిక.

లష్కర్‌లో అభివృద్ధి పనులు

ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

బౌద్ధనగర్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజకవర్గంలో పదిసంవత్సరాలుగా తాము చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిరాటంకంగా కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ అన్నారు. సోమవారం చిలకలగూడ భవానీనగర్‌లో రూ. 20 లక్షలతో చేపడుతున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ సామల హేమతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతాఫల్‌మండి పరిధిలో అన్ని అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు విద్యాసాగర్, స్వర్ణలత, కౌశిక్, కుశాల్‌కుమార్, నాయకులు నవీన్‌కుమార్, అశ్విన్, బెజ్జంకి రాజేష్, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మారావు

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ భవానీనగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన అనంతరం కాంగ్రెస్ నాయకులు తిరిగి మరల రోడ్డు పనులను ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ ఇన్‌చార్జి ఆదం సంతోష్‌కుమార్ ఆదేశాల మేరకు నాయకులు జలంధర్‌రెడ్డి, సందీప్‌రాజ్, అమర్‌నాథ్‌గౌడ్ తదితరులు భవానీనగర్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెండింగ్‌లో ఉన్న పనులతో పాటు కొత్తపనులను చేపడుతున్నామని పలువురు నాయకులు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిధులులేక కాంట్రాక్టర్లు చేసిన పనులకు బీఆర్ఎస్ ప్రభుత్వం డబ్బులు ఇచ్చేదని కాదని, దీంతో చాలామంది కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిధులతో ఈ పనులను చేపడుతున్నామన్నారు.

విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మహంకాళి ఇన్‌స్పెక్టర్ పరశురామ్ పిలుపునిచ్చారు. సోమవారం ఎంజీ రోడ్డులోని తపస్య జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ సిబ్బందితో కలిసి అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ సిబ్బంది స్కిట్ ద్వారా విద్యార్థులకు సైబర్ నేరాలు ఏరకంగా జరుగుతాయో ఉదాహరణగా చేసి చూపించారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలను గురించి అవగాహన కలిగి ఉండాలని సూచిస్తూ సైబర్ నేరగాళ్లు బ్యాంకు సిబ్బంది అని చెప్పి కేవైసీ అప్డేట్ చేయాలని, మీకు ఓటీపీ వస్తుంది అని చెప్పి ఓటీపీ తెలుసుకుని బ్యాంకు ఖాతాలో ఉన్న మొత్తాన్ని ఖాళీ చేస్తారని, అలాగే బెట్టింగ్ యాప్‌లు, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్ చాట్, టెలిగ్రామ్ యాప్‌లకు లింకులు పంపి వాటిని క్లిక్ చేయగానే ఆ యాప్‌ల ద్వారా మన బ్యాంకు ఖాతాలలో ఉన్న డబ్బు ఆటోమెటిగ్‌గా ఖాళీ అవుతుందని, తెలియన నంబర్ల నుంచి వాట్సాప్ వీడియో కాల్స్ చేయడం, అంతేగాక తక్కువ రేట్లకు మొబైల్స్, వస్త్రాలు, వాహనాలు అని ఆఫర్లు పెట్టి అమాయకులను మోసం చేస్తున్నారన్నారు. అందువల్ల అందరూ అప్రమత్తంగా ఉండి ఏదైనా సైబర్ నేరాలు జరిగితే వెంటనే 1930కు కాల్ చేసి ఏ ఫోన్ నంబర్ నుంచి, ఏ ఈ మెయిల్ నుంచి లింక్ వచ్చిందో తెలిపితే వెంటనే వాటిని బ్లాక్ చేసి పోయిన డబ్బును హోల్డ్ చేసే అవకాశం ఉంటుందని దీనిద్వారా పోగొట్టుకున్న నగదును తిరిగి పొందే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సెక్టార్ ఎసై సుబ్రహ్మణ్యం, సైబర్ క్రైమ్ వారియర్ శ్యామ్, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఇన్‌స్పెక్టర్ పరశురామ్

రైలులో 7 బ్యాగులను పోగొట్టుకున్న ప్రయాణికుడు

- కనుగొని అప్పగించిన పోలీసులు
- నిర్లక్ష్యంగా ఉండకూడదు : ఆర్పీఎఫ్ సీఐ కల్పన

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి) : రైళ్లలో ప్రయాణం చేసే సమయంలో తమ లగేజీలను నిర్లక్ష్యం చేయకూడదని నాంపల్లి ఆర్పీఎఫ్ సీఐ కల్పన ప్రయాణికులకు సూచించారు. నాగపూర్ ఇటార్సీ పట్టణానికి చెందిన గోలుయాదవ్ నాగపూర్ నుంచి నాంపల్లికి దక్షిణ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణం చేసి సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో నాంపల్లి రైల్వే స్టేషన్‌కు చేరుకోగా ప్రయాణికుడు ఆదమరిచి తన వద్ద ఉన్న ఏడు బ్యాగులను రైలులోనే మరిచిపోయి కిందికి దిగిపోయాడు. ఆ సమయంలోనే రైలులో జనరల్ తనిఖీలు చేపట్టిన నాంపల్లి ఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లు రవీంద్రతో పాటు కొందరు కానిస్టేబుళ్లు తనిఖీలు చేస్తుండగా ఎస్3లో ఏడు బ్యాగులను కనిపెట్టారు. వెంటనే ఆ బ్యాగులను స్వాధీనం చేసుకున్న పోలీసులు ఆర్పీఎఫ్ పోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచారు. ఈలోగా బ్యాగులకు సంబంధించిన వ్యక్తి గోలుయాదవ్ ఆర్పీఎఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన బ్యాగులు కనిపించడంలేదని ఫిర్యాదు చేయడంతో ప్రయాణికుడి ఐడీ కార్డులు, టికెట్లను పరిశీలించిన అనంతరం ఏడు బ్యాగులను ప్రయాణికుడికి అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ కల్పన మాట్లాడుతూ రైళ్లలో ప్రయాణం చేసే సమయంలో లగేజీలను మరిచిపోవడం ఇంత నిర్లక్ష్యంగా ఉండకూడదని గోలుయాదవ్ అనే ప్రయాణికుడు ఏకంగా ఏడు బ్యాగులను మరిచిపోవడంపై ఆగ్రహించారు. రైళ్లలో ప్రయాణం చేసే సమయంలో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రూ 57వేలు విలువ చేసే లగేజీలను ప్రయాణికుడికి అప్పగించడం జరిగిందన్నారు. 2025 సంవత్సరంలో ఇప్పటికి రూ8.2లక్షల విలువ చేసే వస్తువులను ప్రయాణికులకు అప్పగించడం జరిగిందన్నారు. ప్రతి రోజు ఇలాంటి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.



పోగొట్టుకున్న లగేజీలను ప్రయాణికుడికి అప్పగిస్తున్న నాంపల్లి ఆర్పీఎఫ్ పోలీసులు

సొంత కార్లు.. అద్దె వాహనాలుగా..

(5వ పేజీ తరువాయి)

యువతకు అందించింది. కొందరు అధికారులు డీఓసీ డ్రైవర్లను వేధించి.. తమ వద్ద పని చేయకుండా చేశారు. అనంతరం సొంత కార్లను అద్దె వాహనాలుగా వినియోగిస్తూ వచ్చారు. జీహెచ్‌ఎంసీలో దాదాపు 800మంది అధికారులకు వాహన సదుపాయం ఉంది. ఇందులో సంస్థ సొంత, అద్దె వాహనాలున్నాయి. ప్రాథమిక పరిశీలనలో గుర్తించిన 26 మందికి నోటీసులు ఇవ్వగా.. కేంద్ర, జోనల్, సర్కిల్ కార్యాలయాల పరిధిలో సొంత కార్లను అద్దె వాహనాలుగా ఎంత మంది వినియోగిస్తున్నారన్న వివరాలపై ఆరా తీస్తున్నారు. సొంత నంబర్ ప్లేట్ వాహనాలు ఎంత మంది వాడుతున్నారు..? వాటిలో అద్దె ఎన్ని వాహనాలకు చెల్లిస్తున్నారన్నది గుర్తిస్తే అక్రమాలు బయటపడుతాయని ఓ అధికారి తెలిపారు. సొంత కార్లను అద్దె వాహనాలుగా చూపుతోన్న అధికారులు 80 మందికిపైగా ఉంటారని రవాణా విభాగం వర్గాలు చెబుతున్నాయి. వీరికి నెలకు రూ.27.20 లక్షల చొప్పున యేటా రూ.3.26 కోట్లు చెల్లిస్తున్నారు.



జలమండలి జీఎం వినోద్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న బీజేపీ అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షురాలు సౌందర్యతో పాటు పార్టీ నేతలు

పవర్‌బోర్లకు మరమ్మతులు చేయండి

- రైల్వే జీఎంకు బీజేపీ నాయకుల వినతి

అడ్డగుట్ట, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): అడ్డగుట్ట డివిజన్‌లో దాదాపు 80శాతం పవర్ బోర్లు పాడైపోయి పనిచేయకుండా ఉన్నాయని వాటికి మరమ్మతులు చేయాలని కోరుతూ బీజేపీ అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షురాలు సౌందర్య ఆ పార్టీ నాయకులతో కలిసి సోమవారం మారేడుపల్లి జలమండలి జీఎం వినోద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సికింద్రాబాద్ అడ్డగుట్ట డివిజన్‌లో చాలా ప్రాంతాల్లో పవర్‌బోర్లు పాడైపోవడంతో వేసవి కాలం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పవర్‌బోర్లకు మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారని అన్నారు. రియో పాయింట్ నుంచి సుభాష్ విగ్రహం వరకు నూతనంగా ఏర్పాటు చేసిన పైప్‌లైన్ పనులు మూడుచోట్ల ఏవీరావు టైలర్ దుకాణం, సాయిబాబా ఆలయం, కేజీ ఆస్పత్రి, సుభాష్ విగ్రహం ఎదురుగా ఉన్న ముత్యాలమ్మ ఆలయం వైపు కొత్తగా టీ జంక్షన్‌లు ఏర్పాటు చేస్తే చుట్టుపక్కన ఉన్నటువంటి ప్రాంతాలు సాయినగర్, వెంకట్‌నగర్, వెంకటేశ్వర్‌నగర్, జెసిఎస్‌నగర్, సాయిబాబా ఆలయం ప్రాంతాలకు మాత్రమే నీటి సరఫరా అవుతుంది. ఈ వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని పాడైపోయిన పవర్‌బోర్లకు వెంటనే మరమ్మతులు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నామన్నారు. అడ్డగుట్టలో కేజీ ఆస్పత్రి, సాయినగర్, అడ్డగుట్ట, వెంకట్‌నగర్ ప్రాంతాలకు కలిపి మొత్తం 80శాతం వరకు పవర్‌బోర్లు పనిచేయడంలేదని జీఎం దృష్టికి తీసుకొచ్చామన్నారు. జీఎంను కలిసిన వారిలో బీజేపీ నాయకులు కృష్ణ, హంసరాజు, శివలింగం, రాజేష్‌లు పాల్గొన్నారు.

చోరీ కేసులో పాత నేరస్థుడి అరెస్టు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): చోరీ కేసులో తప్పించుకొని తిరుగుతున్న పాత నేరస్థుడిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. 2019లో జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 18లో బంగారంతో పాటు 50 వేల నగదు దారి దోపిడీ జరిగింది. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడి కోసం అనేక చోట్ల గాలించారు. కాని దొరకలేదు. ఇటీవలె సెల్‌ఫోన్ చోరీ కేసులో సంజీవరెడ్డినగర్ పోలీసులు గోవింద్ బండారి అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ చేశారు. బండారి వేలి ముద్రలు 2019 ఘటనకు సరిపోలి ఉండటంతో పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకోని విచారణ చేయగా నేరం అంగీకరించారు. దోపిడీ అనంతరం బండారి నేపాల్‌కు వెళ్లినట్టు విచారణలో తేలింది. 2020 ఆర్‌సీ పురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ చోరీ కేసులో నిందితుడని తేలింది. నిందితుడిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో మరో నిందితుడు రాజేష్ చత్రి పరారీలో ఉన్నాడు.

రెండేళ్ల వరకు ఇవే నీళ్లు..

(5వ పేజీ తరువాయి)

అందిస్తున్నారు. ఆయా ప్రాంతాలకు ప్రస్తుతం సరఫరా చేసే నీరు ఏమాత్రం సరిపోవడం లేదు.

అదనపు జలాలు తీసుకురాకపోవడం వల్లే..

ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన కృష్ణా ఫేజ్-3, గోదావరి ఫేజ్-1 ప్రాజెక్టులతో నగరానికి నీళ్లు అందుతున్నాయి. ఆ సమయంలో 1200మిలియన్ లీటర్ల నీళ్లు నగరానికి చేరడంతో అప్పట్లో నీటి ఇబ్బందులు తలెత్తలేదు. హైదరాబాద్ మహానగరం ఈ పదేళ్లలో ఔటర్ రింగ్‌రోడ్డును హద్దుగా చేసుకొని శరవేగంగా విస్తరిస్తోంది. గేటెడ్ కమ్యూనిటీ కాలనీలు, బహుళ అంతస్తుల భవనాలు పెద్దఎత్తున వస్తున్నాయి. పదేళ్ల క్రితం వరకు నగరంలో ఏ స్థాయిలో (2600మిలియన్ లీటర్లు) నీళ్లు వచ్చాయో.. ప్రస్తుతం అంతే వస్తున్నాయి. ఈ పదేళ్లలో అదనంగా జలాలు తీసుకొచ్చేందుకు ఒక్క ప్రాజెక్టు చేపట్టలేదు. ప్రస్తుతం నగరంలో సరఫరా అవుతున్న జలాలనే మరో రెండేళ్ల వరకు సరిపుచ్చుకోవాల్సిన అవసరముందని, గోదావరి రెండో ఫేజ్ జలాలు అందితేనే పూర్తిస్థాయిలో నీళ్లు ఇవ్వగలమని అధికారులు అంటున్నారు.

కరాటేపై ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపాలి

అమీర్‌పేట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ఆత్మ రక్షణ విద్య కరాటేపై ప్రతి ఒక్కరూ ఆసక్తిని కనబరచాలని కరాటే మాస్టర్ మురళీధర్ అన్నారు. అమీర్‌పేట గురుగోబింద్ సింగ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ స్టేడియంలో జరిగిన పోటీల్లో శంకర్ పర్పుల్ బెల్ట్ సాధించారు. ఈ సందర్భంగా కోచ్ మురళీధర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఏడో తరగతి చదువుతున్న శంకర్ చిన్ననాటి నుంచి కరాటేపై ఎంతో ఆసక్తితో ఉన్నాడని తెలిపారు. ప్రతి ఒక్కరు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా తమను తాము రక్షించుకోవడంలో పాటు ఇతరులకు రక్షించాలని అన్నారు. కార్యక్రమంలో బాబు రాజ్ మోహన్, స్నేహ, అర్జున్, శశాంక్, కరిష్మాలు బ్రౌన్ బెల్టులు అందుకున్నారు.



శంకర్‌కు సర్టిఫికెట్ ప్రదానం చేస్తున్న కోచ్ మురళీధర్